

## ఉగ్రరూపం దాల్చిన బోగత జలపాతం

**-పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ**

**టీ మీడియా, జూలై 29, వాజేడు:** తెలంగాణ మినీ నయాగరాగా పేరుగాంచిన 3లో

Digital, tmedia.net.in

# టీ-మీడియా

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సామాజికం.. ప్రజల పక్షం...

11వ వార్షికోత్సవం 2016 - 2026
మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

సంపుటి : 200
సంచిక : 308
పేజీలు : 3

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

గురువారం, జులై 30, 2026

# చిన్నారుల భద్రతకు ముప్పు

## -ప్లే స్కూళ్లపై పర్యవేక్షణ ఎక్కడ..?

### -కనిపించని అనుమతులు, భద్రతా ఏర్పాట్లు

**టి మిడియా ,జులై 29,ఖమ్మం ప్రతినిధి:**

**రాష్ట్రంలో ప్రీ-ప్రైమరీ విద్య విస్తరిస్తున్న నేపథ్యంలో ప్లే స్కూళ్ల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. అయితే అదే స్థాయిలో భద్రతా ప్రమాణాలు అమలవుతున్నాయా? సంబంధిత శాఖలు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నాయా? అనే ప్రశ్నలు తల్లిదండ్రుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి.చిన్నారులు ఎక్కువ సమయం గడిపే ప్లే స్కూళ్లలో భవన భద్రత, అగ్నిమాపక ఏర్పాట్లు, అత్యవసర నిష్క్రమణ మార్గాలు, వేర్వేరు ప్రవేశ ద్వారాలు, శిక్షణ పొందిన సిబ్బంది, సందర్శకుల నియంత్రణ వంటి అంశాలు అత్యంత కీలకమైనవి. అయినప్పటికీ, ఈ ప్రమాణాలు ప్రతి కేంద్రంలో ఒకే విధంగా అమలవుతున్నాయా అనే విషయంపై స్పష్టత అవసరమని విద్యావేత్తలు సూచిస్తున్నారు.**





నగరంలోని కొన్ని ప్లే స్కూళ్లలో చిన్నారుల భద్రతకు సంబంధించిన కనీస ప్రమాణాల సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని విద్యాసంస్థల్లో ప్లే స్కూల్‌తో పాటు ఇతర వాణిజ్య కార్యకలాపాలు కూడా నిర్వహిస్తున్న నేపథ్యంలో, చిన్నారుల రాకపోకలకు ప్రత్యేక ప్రవేశ ద్వారాలు ఉన్నాయా? అత్యవసర పరిస్థితుల్లో పిల్లలను సురక్షితంగా బయటకు తరలించే ఏర్పాట్లు ఉన్నాయా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.అలాగే, సిబ్బంది నియామకానికి సంబంధించిన రికార్డులు, అర్హత ధ్రువపత్రాలు, పిల్లల భద్రతకు సంబంధించిన విధానాలు, సందర్శకుల నమోదు పుస్తకాలు, అత్యవసర స్పందన ప్రణాళిక వంటి అంశాలు అన్ని కేంద్రాల్లో సక్రమంగా నిర్వహిస్తున్నారా అనే అంశాన్ని కూడా అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉందని విద్యావేత్తలు సూచిస్తున్నారు.జిల్లా విద్యాశాఖ, మున్సిపల్ అధికారులు, అగ్నిమాపక శాఖలు సంయుక్తంగా ప్లే స్కూళ్లలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, భద్రతా ప్రమాణాల అమలుపై నివేదిక విడుదల చేయాలని పలువురు తల్లిదండ్రులు కోరుతున్నారు.చిన్నారుల భద్రత అనేది రాజీ పడే అంశం కాదు. నిబంధనల అమలు, నిరంతర పర్యవేక్షణ, పారదర్శకతతోనే తల్లిదండ్రుల్లో విశ్వాసం పెరుగుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ప్లే స్కూల్ నడపాలంటే బలమైన, వెడల్పైన మెట్లు ఉండాలి.హ్యాండ్రైల్స్ , పిల్లలకు సురక్షితమైన రైలింగ్ ఉండాలి.అత్యవసర నిష్క్రమణ ఏర్పాటు ఉండాలి.

ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు , ఇతర అగ్నిమాపక భద్రతా పరికరాలు ఉండాలి. బాల్కనీలు, ఓపెన్ ఏరియాల్లో కనీసం 1.2 మీటర్ల ఎత్తు రక్షణ గోడ/రైలింగ్ ఉండాలి. పిల్లలు జారిపడకుండా ఫ్లోర్ సురక్షితంగా ఉండాలి.సీసీటీవీ,తగిన సిబ్బంది పర్యవేక్షణ ఉండాలి.

ప్రధాన నిబంధనలు

**వయస్సు:**సాధారణంగా 6 నెలల నుండి 6 సంవత్సరాల వరకు పిల్లలను చేర్చుకోవచ్చు.భవనం:సురక్షితమైన, శుభ్రమైన భవనం.తగిన వెలుతురు, గాలి, తాగునీరు.పిల్లలకు వేర్వేరు ఆట, విశ్రాంతి, భోజన ప్రదేశాలు ఉండాలి.

భద్రత:ఫస్ట్‌ఎయిడ్బాక్స్తప్పనిసరి. ఫైర్సేఫ్టీఏర్పాట్లు.విద్యుత్ప్లగ్‌లు ,మెట్లు,ప్రమాదకరవస్తువులకురక్షణ.సందర్శకుల నమోదు పుస్తకం నిర్వహణ.సిబ్బందిశిక్షణ పొందిన కేర్ గివర్లు.పిల్లల సంఖ్యకు అనుగుణంగా సిబ్బంది.పిల్లలతో పనిచేసే సిబ్బంది ప్రవర్తన,భద్రతాప్రమాణాలుపాటించాలి. పిల్లలను ఎవరు తీసుకెళ్లవచ్చు, అత్యవసర సమయంలో ఎలా స్పందించాలి వంటి లిఖితపూర్వక విధానం.

ఆరోగ్యం:పిల్లలఆరోగ్యరికార్డులు.శుభ్రమైనమరు గుదొడ్లు. చేతులు కడుక్కునేసదుపాయం. పోషకాహారం అందించేవిధానం.

**రికార్డులు:** అడ్మిషన్ రిజిస్టర్.హాజరు రిజిస్టర్.తల్లిదండ్రుల సంప్రదింపు వివరాలు.అత్యవసర వైద్య వివరాలు.నిబంధనల ఉల్లం ఘన (మరో కథనంలో)

# జమ్మూ కాశ్మీర్ గవర్నర్ ఖమ్మంలో పర్యటన



పుష్పగుచ్ఛం అందించిన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**టీ మీడియా,జులై29,ఖమ్మం:**జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా బుధవారం ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేశారు. జిల్లా పర్యటన సందర్భంగా ఎన్ఎస్పీ అతిథి గృహానికి చేరుకున్న లెఫ్టినెంట్ గవర్నర్‌కు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఘనంగా స్వాగతం పలికారు. పుష్ప గుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా ఆహ్వానించిన కలెక్టర్, అధికారుల తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు.ఎన్ఎస్పీ అతిథి గృహం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ అధికారుల గౌరవ వందనాన్ని లెఫ్టినెంట్ గవర్నర్ స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్ లతో పాటు పలువురు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు లెఫ్టినెంట్ గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన లెఫ్టినెంట్ గవర్నర్‌కు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధిపై విస్తృతంగా వివరించారు. జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, వ్యవసాయ అభివృద్ధి, పారిశ్రామిక పురోగతి, సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్యం, మౌళిక సదుపాయాల విస్తరణ, గ్రామీణ, పట్టణాభివృద్ధి, పెట్టుబడుల ప్రోత్సాహం తదితర అంశాలపై వివరించారు.అదేవిధంగా జిల్లా భౌగోళిక స్వరూపం, సహజ వనరులు, సాంస్కృతిక వారసత్వం, పారిశ్రామిక అవకాశాలు, ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాల అమలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని కలెక్టర్ వివరించారు. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు.ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా లెఫ్టినెంట్



గవర్నర్ మనోజ్ సిన్హా వివిధ కార్యక్రమాల్లో పాల్గొని, జిల్లా ప్రజల ఆతిథ్యానికి అభినందనలు తెలియజేసిన అనంతరం తన తదుపరి పర్యటన కార్యక్రమాలకు హైదరాబాదు బయలుదేరారు.





## పేదల సంక్షేమమే ధ్యేయం

### -మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**తిరుమలాయపాలెం** :ప్రతి పేద కుటుంబం సంక్షేమం, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి భరోసా కల్పిస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. బుధవారం పాలేరు నియోజకవర్గం లోని తిరుమలాయపాలెం మండలంలో మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి విస్తృతంగా పర్యటించి పలు సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పాపాయిగూడెం గ్రామం లో రూ. 2 కోట్ల 40లక్షల అంచనా వ్యయంతో ఖమ్మం -వరంగల్ ఆర్‌డబీ రోడ్ నుండి తెట్టెలపాడు మీదుగా పాపాయిగూడెం వరకు చేపట్టిన బీ.టీ. రోడ్డు నిర్మాణ పనులకు, అనంతరం జూపెడ గ్రామంలో రూ. 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. మేడిదపల్లి ఆర్టీసీ బస్ షెల్టర్ ను అలాగే గ్రామంలో 3లో

# అప్రమత్తంగా ఉండాలి

**-జంపన్న వాగును పరిశీలించిన ఎస్‌డీపీఓ రవీందర్**

**టీ మీడియా, జూలై 29,తాడ్వాయి:** ములుగు సబ్ డివిజన్ పరిధిలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ములుగు సబ్ డివిజనల్ పోలీసు అధికారి (ఎస్‌డీపీఓ) రవీందర్ సూచించారు. బుధవారం మేడారంలోని జంపన్న వాగు ఉధృతిని ఆయన పరిశీలించారు.భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు, చెరువులు, లోతట్టు ప్రాంతాలు ప్రమాదకరంగా మారే అవకాశం ఉన్నందున అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు వెళ్లవద్దని సూచించారు. ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు, కాలువలు లేదా రహదారులపై నీరు ప్రవహిస్తున్న ప్రాంతాలను ఎట్టి పరిస్థితుల్లోనూ దాటేందుకు ప్రయత్నించవద్దని హెచ్చరించారు.తల్లిదండ్రులు తమ పిల్లలను వరద నీరు ఉన్న ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రైతులు, పశువుల కాపరులు వర్షం, పిడుగులు పడుతున్న సమయంలో చెట్ల కింద నిలబడకుండా సురక్షిత ప్రాంతాల్లో ఆశ్రయం పొందాలని సూచించారు. వాహనదారులు ముఖ్యంగా రాత్రి వేళల్లో అత్యంత అప్రమత్తంగా ప్రయాణించాలని, రహదారుల పరిస్థితిని తెలుసుకున్న తర్వాతే ప్రయాణాలు చేపట్టాలని తెలిపారు. రహదారులు దెబ్బతినడం, చెట్లు కూలిపోవడం, వరద నీరు చేరడం లేదా రహదారులపై నీరు ప్రవహించడం వంటి పరిస్థితులు ఎదురైతే ములుగు జిల్లా పోలీసు సిబ్బంది 24 గంటలూ అప్రమత్తంగా ఉండి లోతట్టు ప్రాంతాలు, వాగులు, ప్రధాన రహదారులు, వరద ప్రభావిత ప్రాంతాల్లో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారని ఎస్‌డీపీఓ తెలిపారు.ప్రజలందరూ పోలీసు శాఖతో పాటు ఇతర ప్రభుత్వ శాఖలు జారీ చేసే సూచనలు, హెచ్చరికలను పాటిస్తూ తమ భద్రతతో పాటు ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని రవీందర్ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా పస్రా సీఐ దయాకర్, ఎస్‌ఐ కమలాకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





## బాలుడి మృతి ఘటనతో ప్రజత్ క్లినిక్ సీజ్..

**-నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**టీ మీడియా, జూలై 29,మరిపెడ:** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో ఇటీవల వైద్యం వికటించి బాలుడు మృతి చెందిన ఘటన నేపథ్యంలో ప్రజత్ క్లినిక్‌ను సీజ్ చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవి రాథోడ్ తెలిపారు.బుధవారం ఆయన మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు (ఆర్‌ఎంపీలు) ప్రథమ చికిత్స మాత్రమే అందించాలని సూచించారు. క్లినిక్‌లలో బెడ్లు ఏర్పాటు చేసి ఇంజెక్షన్లు ఇస్తూ నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేయడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు.ఈ ఏడాదిలో ఇదే క్లినిక్‌లో ఇద్దరు మృతి చెందిన ఘటనలపై విచారణ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్హతకు మించి వైద్య సేవలు అందిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మనోహర్ కృష్ణ పాల్గొన్నారు.



## బీఎల్‌ఏలకు దిశానిర్దేశం

**మాజీ ఎమ్మెల్యే మెచ్చా, ఉప్పల వెంకట రమణ**

**టీ మీడియా, జూలై 29,దమ్మపేట:**అశ్వారావుపేట నియోజకవర్గంలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్)(ప్రత్యేక సమగ్ర పరిశీలన)ప్రక్రియ పురోగతిపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ సభ్యత్వ నమోదు ప్రక్రియ ఇంచార్జ్, ఉప్పల వెంకటరమణ, అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు తో కలిసి సుదీర్ఘంగా సమీక్షించారు. మండల పరిధిలోని తాటిసుబ్బనగూడెం, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నివాసంలో వారిద్దరూ ప్రత్యేకంగా భేటీ అయ్యారు.ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పనుల తీరుపై ఇరువురు నేతలు క్షేత్రస్థాయి వివరాలు సేకరించారు. నిన్నటి వరకు ఆన్‌లైన్, డిజిటల్ విధానంలో ఎంత శాతం పరిశీలన పూర్తయింది, ఇంకా ఏ ఏ ప్రాంతాల్లో ప్రక్రియ పెండింగ్‌లో ఉందనే గణాంకాలను పరిశీలించారు. నియోజకవర్గంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పనులు ఎక్కడెక్కడ మందకొడిగా సాగుతున్నాయో ఆరా తీశారు.అనంతరం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లతో (బీఎల్‌ఏ) ఫోన్లలో నేరుగా మాట్లాడారు. నూతన ఓటర్ల నమోదు, తప్పుల సవరణ, మరణించిన వారి పేర్ల తొలగింపు వంటి పెండింగ్ పనులన్నింటినీ నిర్దేశిత గడువులోగా పూర్తి చేసే బాధ్యతను బీఎల్‌ఏలు తీసుకోవాలని ఆదేశించారు. నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను విజయవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పగడాల నరేంద్ర, మండల మాజీ అధ్యక్షులు దొడ్డ రమేష్, మండవ సత్య ఉన్నారు.

## సీజనల్ వ్యాధుల పై మపంచాయతీ ముందస్తు చర్యలు

**టీ మీడియా, జూలై 29,దమ్మపేట** :వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రాబలకుండా ముందస్తు చర్య లో భాగంగా దమ్మపేట మండలం అక్కినేపల్లి గ్రామపంచాయతీ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని చేపట్టింది ప్రజా ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా గ్రామంలోని వీధులు డ్రైనేజీలు పరిసర ప్రాంతాలలో విస్తృతంగా బ్లీచింగ్ పౌడర్ పారిశుద్ధ్య చర్యలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులు పంచాయతీ కార్యదర్శి సమక్షంలో గ్రామ పంచాయతీ సిబ్బంది నిర్వహించారు గ్రామంలోని ప్రధాన వీధులు డ్రైనేజీలు నీరు నిలవ ఉండే ప్రాంతాల పరిసరాలను శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్ చల్లడం ద్వారా వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ప్రతినిధులు మాట్లాడుతూ డెంగ్యూ మలేరియా వైరల్ జ్వరం వంటి సీజనల్ వ్యాధులను అరికట్టానికి పారిశుద్ధ్యమే ప్రధాన ఆయుధమని తెలిపారు అదేవిధంగా గ్రామ ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు.





## ఆరోగ్య కేంద్రానికి రూ.20 వేల విలువైన ఫ్రిజ్ వితరణ

**దాత కిలారి వెంకటేశ్వరరావును సన్మానించిన సర్పంచ్**

**టీ మీడియా,జులై29,సింగరేణి(కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలం మాదారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి దాత కిలారి వెంకటేశ్వరరావు రూ.20 వేల విలువైన ఫ్రిజ్‌ను వితరణ చేశారు.మంగళవారం ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ చేతుల మీదుగా ఫ్రిజ్‌ను ఆరోగ్య కేంద్రానికి అందజేశారు.ఈ సందర్భంగా దాత కిలారి వెంకటేశ్వరరావును సర్పంచ్ ఘనంగా సన్మానించారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ,ఆరోగ్య కేంద్రంలో వ్యాక్సిన్లు,ఇతర ఔషధాలను నిల్వ చేయడానికి ఫ్రిజ్ లేక వైద్య సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ అవసరాన్ని గుర్తించి దాత ముందుకు వచ్చి ఫ్రిజ్ అందించడం అభినందనీయమని కొనియాడారు.గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని,గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రభుత్వ నిధులతో పాటు దాతల సహకారాన్ని కూడా సమీకరించేందుకు కృషి చేస్తున్నట్లు సర్పంచ్ ఉమా నరేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్,ఏఎన్ఎం పుష్ప,చందన,గ్రామ పెద్ద కాసాని లక్ష్మీనారాయణ,వార్డు సభ్యులు అజ్మీర శారద,అజ్మీర రజిని,భారతి,ఆసుపత్రి సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ టైగర్స్ డే

## సందర్భంగా పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ

**జూనియర్ కళాశాలలో మొక్కలు నాటిన అటవీశాఖ అధికారులు**

**టీ మీడియా,జులై29,సింగరేణి(కారేపల్లి):**అంతర్జాతీయ టైగర్స్ డే సందర్భంగా కారేపల్లి అటవీశాఖ రేంజ్ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఫారెస్ట్ కార్యాలయం నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.విద్యార్థులు,అధికారులు పర్యావరణ పరిరక్షణకు ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావు,కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.విజయకుమారి మాట్లాడుతూ అడవులు,వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.పర్యావరణ సమతుల్యతను కాపాడాలంటే మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని,పులులు సహా వన్యప్రాణులను రక్షించడం ద్వారా ప్రకృతి సమతుల్యత కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సుధారాణి,డిప్యూటీ రేంజ్ ఆఫీసర్,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు,బీట్ ఆఫీసర్లు,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.






## ఆగస్టు 1 న ఖమ్మం లో జాబ్ మేళా

**-జిల్లా ఉపాధి కల్పన అధికారి మాధవి**

**టీ మీడియా, జూలై 29, కూసుమంచి** :ఉమ్మడి ఖమ్మం జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు హరేకృష్ణ చారిటీ వారిచే ఆగస్టు 1వ, తేదీన ( శనివారం ) ఉదయం 10 గంటలకు ఖమ్మం టేకులపల్లి ప్రభుత్వ ఐ టీ ఐ ప్రాంగణంలోని అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ ( ఏ టి సి ) నందు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జాబ్ మేళాలో డిస్ట్రిబ్యూషన్, ప్రొడక్షన్, మెయింటెనెన్స్, మిల్క్ ప్లాంట్, క్వాలిటీ, ఐటీ, పర్చేజ్, అకౌంట్స్, ఆపరేషన్స్ విభాగాల్లో ఇన్‌చార్జ్, ఎగ్జిక్యూటివ్, సూపర్‌వైజర్, టెక్నీషియన్, మేనేజర్ తదితర పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.ఐటీఐ, డిప్లొమా, బీటెక్, బీకాం, ఫుడ్ టెక్నాలజీ, కంప్యూటర్స్, హోటల్/హాస్పిటాలిటీ నేపథ్యంతో కూడిన ఏదైనా డిగ్రీ అర్హతలు కలిగి, సంబంధిత అనుభవం ఉన్న అభ్యర్థులు పోస్టును బట్టి దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. పోస్టులను బట్టి 18 నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన అభ్యర్థులు అర్హులని, ఎంపికైన వారికి 20 వేల నుండి 80 వేల వరకు నెలవారీ వేతనం అందజేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.అర్హత, ఆసక్తి గల ఖమ్మం జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల ధృవ పత్రాల జిరాక్స్ కాపీలు తీసుకొని ఆగస్టు 1వ, తేదీన ( శనివారం ) జరుగు జాబ్ మేళాకు హాజరు కావాలని, ఇంకా అవసరమైన సమాచార వివరాల కొరకు హరే కృష్ణ చారిటీస్ హెచ్ ఆర్ : సెల్ నెంబర్ 9372478535 ను సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారిని మాధవి తెలిపారు.

## ఛలో హైదరాబాద్ జయప్రదం చేయండి

**టీ మీడియా, జూలై 29, కూసుమంచి:**కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పాత పెన్షన్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 23 తేదీన టి ఎస్ సి పి ఎస్ ఈ యూ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ఉద్యోగ,ఉపాధ్యాయులు జయప్రదం చేయాలని సి పి ఎస్ ఈ యూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు చంద్రకంటి శశిధర్ పిలుపునిచ్చారు. కూసుమంచి మండలం కేంద్రం లో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెన్షన్ అనేది ఉద్యోగికి ఇచ్చే భిక్షం కాదని,తమ హక్కుగా ప్రభుత్వం గుర్తించాలని కోరారు.అనంతరం కూసుమించి మండల విద్యాధికారి రాయల వీరస్వామి చేతుల మీదుగా ఆగస్టు 23న చేపట్టిన ఛలో హైదరాబాద్ గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సి పి ఎస్ బాధ్యులు బత్తుల ఉపేందర్, మందుల బిక్షం, ఆవునూరి శ్రీదేవి, పీ ఆర్టీయు బాధ్యులు శీలం ఆంజనేయులు, యు టి ఎఫ్ బాధ్యులు మండవ నరసయ్య, టి పి టి ఎఫ్ ఉపేందర్ తో పాటు నవీన్, రాంబాబు, సాయికుమార్, ఇనపనూరి ముత్తయ్య, నరేష్, రామకృష్ణ, సురేష్, నవ్య, చైతన్య, సాయి లక్ష్మి, చిట్టి, శ్రీలక్ష్మి, రిజ్వాన, తదితర సి పి ఎస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమమే ధ్యేయం

నిర్మాణ పూర్తి అయిన ఇందిరమ్మ ఇండ్ల లను మంత్రి ప్రారంభించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం సమాజంలోని ప్రతి పేద వ్యక్తికి భరోసా, భద్రత కల్పిస్తోందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు విజయవంతంగా కొనసాగుతూ ఉన్నాయని తెలిపారు. పేదల చిరకాల స్వప్నమైన సొంత ఇంటిని సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి సుమారు 3,500 ఇళ్లు, రెండో విడతలో మరో 2,000 ఇళ్లు మంజూరు చేశామని, అనంతరం కూడా దశలవారీగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు అందజేస్తామని స్పష్టం చేశారు.రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంటూ, రూ. 2 లక్షల వరకు రైతు రుణమాఫీ అమలు చేశామని తెలిపారు. రైతు భరోసా పథకం కింద అర్హులైన రైతుల ఖాతాల్లో తొలి విడతగా రూ.6 వేల చొప్పున టింగ్..టింగ్ అనే మెసేజ్ ద్వారా జమ అయినట్లు వెల్లడించారు. రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేసిందని, సన్న ధాన్యం సాగు చేసిన రైతులకు క్వింటాల్‌కు రూ.500 ప్రోత్సాహకం అందిస్తున్నామని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాల మెరుగుదలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఎల్‌నినో ప్రభావం పై రైతులు అవగాహన కలిగివుండాలని, శాస్త్రవేత్తలు సలహాలు, సూచనలు పాటించి, పంటల వైవిధ్యీకరణను అనుకూల పంటలు, తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటల సాగు వైపు దృష్టి పెట్టాలని సూచించారఈ కార్యక్రమాల్లో పంచాయతీ రాజ్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, తిరుమలాయపాలెం మండల ఎంపిడివో సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రరూపం దాల్చిన బోగత జలపాతం

ములుగు జిల్లా వాజేడు మండలంలోని చీకుపల్లి అటవీ ప్రాంతంలో ఉన్న బోగత జలపాతం గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఉగ్రరూపం దాల్చింది. భారీగా వరద నీరు చేరడంతో జలపాతం ఉధృతంగా ప్రవహిస్తోంది.పరిస్థితిని గమనించిన అటవీశాఖ అధికారులు పర్యాటకుల భద్రత దృష్ట్యా బోగత జలపాతం సందర్శనను తాత్కాలికంగా నిలిపివేశారు. ఎలాంటి సమాచారం అందుకున్న ములుగు జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో, ఏటూరునాగారం ఏఎస్పీ మనన్ భట్ బోగత జలపాతాన్ని సందర్శించి వరద ఉధృతిని పరిశీలించారు.అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ పరిస్థితి సాధారణ స్థితికి వచ్చే వరకు ఎవరినీ జలపాతం సందర్శనకు అనుమతించవద్దని ఆదేశాలు జారీ చేశారు.

# బదిలీ అయిన అధికారులు సన్మానించిన ఐటీడీఏ అధికారి శుభం నోక్వాల్

**టీ.మీడియా,జూలై29,చింతూరు:**పోలవరం జిల్లా చింతూరు ఐటిడిఏ లో విధులు నిర్వహిస్తున్న ఏవో రాజ్ కుమార్. డి. ఇ. జి మురళి బదిలీ కావడంతో వారిరువురిని బుధవారం ఐటీడీఏ కార్యాలయంలో ప్రాజెక్ట్ అధికారి శుభం నౌక్వాల్ శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో విధులు నిర్వహించి తమ సేవలను ప్రజలకు అందించడంలో నిర్విరామ కృషి చేశారని బదిలీ అయిన ప్రాంతంలో కూడా మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలని ప్రజల అవసరాలను సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పై అధికారుల ఆదేశాలను అనుసరిస్తూ ముందుకు ఎదగాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.డి మురళి మాట్లాడుతూ మూడున్నర సంవత్సరాల కాలం చింతూరు ఏజెన్సీ ప్రాంతంలో ఇంజనీరింగ్ సెక్షన్ లో తమకు ఎంతో సహాయ సహకారాలు అందించడం జరిగిందని కిందిస్థాయి నుంచి పై స్థాయి వరకు అధికారులు




ఎప్పటికప్పుడు సూచనలు ఇచ్చి ప్రోత్సహించటం జరిగిందని మన్య ప్రాంతంలో సేవలు చేయటం ఎక్కువ ఎంతగానో సంతృప్తినిచ్చిందని తెలిపారు. అనంతరం ఐటిడిఏ పిఓ సిబ్బంది గుచ్చాలా ను అందించి మెమొంటోలను అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో సుండం శ్రీనివాస్ దొర. ఎస్ఎంఓ. ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ తరుణ్. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్న గవర్నర్ మనోజ్ సిన్హా

**టీ మీడియా, జూలై 29, ఖమ్మం :**నగరంలోని కార్పొరేషన్ పరిధి వెలుగుమట్లలో ఉన్న కాన్‌రాయ్ స్కూల్‌ను జమ్మూ ఉ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా బుధవారం సందర్శించారు. బ్యాండ్ వాయిద్యాల నడుమ వేద పండితులు పూర్ణకుంభంతో గవర్నర్‌కు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఏకశిల గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఎఫ్‌ఎం పోడ్‌కాస్ట్ స్టూడియోను గవర్నర్ ప్రారంభించారు. అనంతరం స్కూల్ న్యూస్‌లెటర్‌ను ఆవిష్కరించి, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. ఇన్వెస్టిచర్ సెరిమనీ (విద్యార్థి నాయకత్వ బాధ్యతల ప్రదానోత్సవం)లో భాగంగా విద్యార్థులకు బ్యాడ్జీలను అందజేశారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు గ్రహీతలు నాగబత్తిన భాస్కర్, పెసర ప్రభాకర్ రెడ్డిలను శాలువాలతో సత్కరించి, మెమెంటోలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా గవర్నర్ మనోజ్ సిన్హా మాట్లాడుతూ, ప్రతి శనివారం నిర్వహిస్తున్న "నో బ్యాగ్ డే" కార్యక్రమాన్ని



అభినందించారు. విద్యార్థుల క్రమశిక్షణ, ప్రతిభ తనను ఎంతో ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు. స్కూల్ చైర్మన్ నామ తరుణ్ తన నాయనమ్మ నామ వరమ్మ పేరు మీద, లాభాపేక్ష లేకుండా చిన్న వయస్సులోనే విద్యాసంస్థను నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. వి శివుని అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడి నుంచి ఖమ్మం రూరల్ మండలంలోని మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తల్లిదండ్రులు ముత్తయ్య--వరమ్మల స్మృతి వనాన్ని సందర్శించి వారి విగ్రహాలకు నివాళులర్పించారు. వారి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని పరిశీలించారు. ఈ సందర్భంగా నామ ముత్తయ్య--వరమ్మ జీవిత విశేషాలు, సమాజానికి వారు అందించిన సేవల గురించి నామ సోదరుడు సీతయ్య గవర్నర్‌కు వివరించారు. ఈ కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్ మధు, స్కూల్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, నామ శ్రేయోభిలాషులు, డాక్టర్లు, లాయర్లు, ఛాంబర్ అఫ్ కామర్స్ సభ్యులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

## పులుల సంరక్షణలో అందరూ భాగస్వాములు కావాలి

**టీ మీడియా, జూలై 29, తల్లాడ**

పులుల సంరక్షణ మన అందరి బాధ్యతని, అందరూ భాగస్వాములు కావాలని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జీ.ఉమ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం తల్లాడ రేంజ్ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో అటవీ శాఖ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొని పులుల సంరక్షణ, అడవుల పరిరక్షణ, వన్య ప్రాణుల రక్షణపై నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, పులుల సంరక్షణ పర్యావరణ పరిరక్షణ అంశాలపై విద్యార్థులకు వ్యాస, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఎఫ్ఆర్ఓ ఉమ మాట్లాడుతూ పులులు ఇతర వన్యప్రాణాలను సంరక్షించడం అందరి బాధ్యత అన్నారు. అడవులను పరిరక్షించడం ద్వారానే భావితరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించగలమని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బి.బాలాజీ, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు ఆర్ కవిత, పి.కిషోర్ కుమార్, అటవీ శాఖ సిబ్బంది వి.స్వాతి, లావణ్య, సమత, అరుణ, శ్రీకాంత్, భీమ, హరికృష్ణ, అజం అలీ, వీరభద్రం, ఎస్కే పాషా, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

